EENADU
12-8-87

# బంకతెగులు నివారణారీతి

12/8/8

అనంతపురం, ఆగస్టు 11 (న్యూస్‌టుడే): అనంతపురం జిల్లాలో చీనీ తోటలకు బంకతెగులు (గమాసిన్) సోకడంవల్ల పంట దిగుబడి తగ్గిపోయి, రైతులు నష్టాల పాలవుతున్నారు. ఈరకం తెగులు వర్షాకాలంలో ఎక్కువగా వ్యాపిస్తుంది. ఇది సోకిన చెట్ల ఆకులు పోషక పదార్థాల లోపంవల్ల పండుబారిరాలిపోతాయి. పూత పుచ్చి పోవడమేగాక కాయలు సరిగారావు. చివరకు చెట్లు ఎండిపోతాయి. తెగులవల్ల చెట్టు కాండం భాగంలో నుండి జిగురు పదార్థం స్రవించడం మొదలవుతుంది. అడుగుభాగం చేరిన జిగురు నీటిద్వారా మరో చెట్టుకు సోకుతుంది. ఫలితంగా పంట గణనీయ స్థాయిలో దెబ్బతింటుంది.

ఈతెగుళ్ల నివారణకు రైతులు వర్షాకాలంలో అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖాధికారులు సూచిస్తున్నారు. బోరో మిశ్రమాన్ని చెట్టు కాండానికి కొన్ని అడుగుల ఎత్తువరకు పూయాలి. ఫటాలాక్సిన్-84ను లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలి. అంతేకాక బంక ఏర్పడిన భాగాన్ని తొలగించి ఒకశాతం పొటాషియం పర్మాంగనేట్ నీటితో కడిగి తెగులును అరికట్టవచ్చునని జిల్లా పండ్లతోటల అభివృద్ధి సమాఖ్య సలహాదారు పి.సుధాకరరావు రైతులకు తెలియజేశారు.